www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## బడంగ్‌పేట్ సర్కిల్‌లో 40 లక్షల నిధులు గోల్‌మాల్

2 లో..

పాత భవనానికి నూతన డోర్లు,కిటికీలు, కుండీలు ఏర్పాటు చేసి 40 లక్షలు స్వా చేసినట్టు ఆరోపణలు

యాదాద్రి భువనగిరి | మంగళవారం 30, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 219 | పేజీలు: 08 | వెల: 5/



# చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీక

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): శాసనమండలి,శాసనసభ రెండు చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీకలని సభ్యుల ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, మంత్రులపై ఉంటుందని సభలు జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకంగా, వేగంగా మంత్రులకు, సభ్యులకు సమాచారం అందించాల్సి ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

సోమవారం సాయంత్రం శాసనసభ ప్రాంగణంలోని మొదటి సమావేశ మందిరంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రజాసామికంగా సభ జరపాలని ప్రభుత్వం సీరియస్ గా ఆలోచన చేస్తుందని, ప్రజలకు, సభ్యులకు జవాబుదారీగా ఉండాలన్న దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఉన్నందున అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశాలకు మంత్రులు చాలా సీరియస్ గా ప్రిపేర్ అయి వస్తున్నందున అధికారులు కూడా అందుకు అనుగుణంగా పూర్తి సమాచారంతో సభలు జరిగినన్ని రోజులు అందుబాటులో ఉండాలని తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలు అత్యంత పవిత్రమైనవి ఈ సభకు వచ్చే సభ్యులు గొప్ప ఆశయాలు, లక్ష్యాలతో సభకు వస్తున్నారన్న విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలని తెలిపారు. ప్రజలకు ఏదో మేలు చేయాలన్న తపనతో ప్రతి సభ్యుడు సభకు వస్తారు, ప్రజల సమస్యలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏదో ఒక సమాధానం రాబట్టాలన్న ఆలోచనలతో మిగతా 2లో..

# పోలీస్ కమిషనరేట్ల పునర్ వ్యవస్థీకరణ

- నాలుగు పోలీస్ కమిషరేట్లు ఏర్పాటు చేస్తూ నిర్ణయం
- కమిషనరేట్ల పరిధి నుంచి భువనగిరి జిల్లా మినహాయింపు

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య): పునర్ వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు ఫ్యూచర్ సిటీతో కలిపి పోలీస్ వ్యవస్థను నాలుగు కమిషనరేట్లుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 9న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేయడం జరిగింది. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దేందుకు పలు చర్యలు తీసుకుంది.

దీనిలో భాగంగా రాష్ట్రాన్ని క్యూర్(CURE), ప్యూర్(PURE), రేర్(RARE) అని మూడు భాగాలుగా విభజించి, ప్రతీ ప్రాంతానికి ఒక ప్రత్యేక వ్యూహం, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్ణయించింది.

ఇందులో భాగంగా రాష్ట్రానికి అతి ముఖ్యమైన ఓఆర్ఆర్ లోపలి 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలుపుతూ చట్టపరమైన మార్పులు చేసింది. ఈ వ్యూహం ద్వారా ఈ ప్రాంతంలో ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంది. జీహెచ్ఎంసీ ప్రాంతాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్ వ్యవస్థీకరించారు. ఇదే విధంగా ఇతర శాఖలను పునర్ వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు మెరుగైన సేవలు, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగాంగా పోలీస్ వ్యవస్థను నాలుగు కమిషనరేట్లుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న మూడు కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరిస్తూ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్ గిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లను ఏర్పాటు చేశారు.

అసెంబ్లీ, సెక్రటేరియట్, బేగంపేట, శంషాబాద్ ఎయిర్ పోర్టు, బుద్వేల్ హైకోర్టు లాంటి కీలక ప్రాంతాలను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి తీసుకొచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న IT ప్రాంతాలు గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ, మాదాపూర్, రాయదుర్గ్, పారిశ్రామిక ప్రాంతాలు పఠాన్ చెరు, జీనోమ్ వ్యాలీ, RC పురం, అమీన్ పూర్ తదితర ప్రాంతాలు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉండనున్నాయి.

రాచకొండ కమిషనరేట్‌ను పునర్ వ్యవస్థీకరించి మల్కాజ్ గిరి పేరుతో కొత్త కమిషనరేట్ ను ఏర్పాటు చేశారు. కీసర, శామీర్ పేట, కుత్బుల్లాపూర్, కొంపల్లి తదితర ప్రాంతాలు ఈ కమిషనరేట్ పరిధిలోకి వస్తాయి. ఇప్పటి వరకు రాచకొండ పరిధిలో ఉన్న భువనగిరిని ప్రత్యేక పోలీస్ యూనిట్‌గా ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్పీని నియమించనున్నారు.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ కోసం కొత్త కమిషనరేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, తదితర ప్రాంతాలు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి తీసుకు వచ్చారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు కమీషనరేట్లకు పోలీస్ కమిషనర్లను, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్పీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జనవరి 2 నుంచి 7వరకు
# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- స్పీకర్ ఛాంబర్లో బీఏసీ సమావేశం
- జనవరి 2 నుంచి 7వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం
- రేపట్నుంచి జనవరి 1 వరకు సమావేశాలకు విరామం




హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత ఇటీవల మరణించిన దివంగత మాజీ ఎమ్మెల్యే, మండలి సభ్యులకు సభ సంతాపం ప్రకటించింది. అనంతరం పలు ఆర్డినెన్స్‌లను ఉభయసభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రశ్నోత్తరాలు రద్దు చేసిన స్పీకర్ జీరో అవర్‌ను కొనసాగించగా పలువురు సభ్యులు తమ నియో జకవర్గ సమస్యలను ప్రస్తావించారు. బీఏసీలో శాసనసభ సమావేశాలు జనవరి 2 నుంచి 7 వరకు జరపాలని నిర్ణయించారు.

### రెండు గంటలు సాగిన శాసనసభ

అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో తొలిరోజున దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డిదామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాపం తెలిపింది. అనంతరం స్పీకర్ జీరో అవర్ నిర్వహించారు. శాసన మండలిలో మాజీ ఎమ్మెల్సీలు మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు సంతాపం ప్రకటించారు. అనంతరం బీఎస్టీ సవరణల ఆర్డినెన్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ మొదటి, రెండో సవరణల ఆర్డినెన్స్‌లు, పురపాలక సంఘాల సవరణల ఆర్డినెన్స్, తెలంగాణ సమగ్ర శిక్షా ఆడిట్ నివేదిక, పీఎం స్కూల్ రైజింగ్ ఇండియా ఆడిట్ రిపోర్ట్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉభయ సభల్లో ప్రవేశ పెట్టారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సవరణల ఆర్డినెన్స్‌లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉభయ సభల్లో ప్రవేశ పెట్టారు. తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణల ఆర్డినెన్స్ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఉభయసభల్లో ప్రవేశ పెట్టారు. ఆయా ఆర్డినెన్స్‌ల ద్వారా తెచ్చిన సవరణలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రస్తుత సమావేశాల్లో బిల్లులు ప్రవేశపెట్టనున్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాలు రద్దు చేసిన స్పీకర్ జీరో అవర్ నిర్వహించారు. ఈ సమయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐలకు చెందిన సభ్యులు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. దాదాపు రెండు గంటలు శాసనసభ సాగింది.

### బీఏసీ సమావేశం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం జరిగింది. అసెంబ్లీ సమావేశాలపై బీఏసీ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. స్పీకర్ ఛాంబర్లో జరిగిన బీఏసీ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్లు హాజరయ్యారు. మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసెంబ్లీ పనిదినాలు ఎజెండాను ఈ సమావేశంలో ఖరారు చేశారు.

### 15 రోజులు సమావేశాలు జరపాలని పట్టుపట్టాం : హరీశ్

బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు మాట్లాడారు. అసెంబ్లీ సమావే శాలు 15 రోజులు జరపాలని పట్టుపట్టామని వివరించారు. వారం రోజులు జరిపి మళ్లీ బీఏసీ పెడతామన్న స్పీకర్ చెప్పారన్న హరీశ్రావు అసెంబ్లీలో పీపీటీ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్కు అవకాశం ఇవ్వనందుకు బహిష్కరించామని భట్టి విక్రమార్క అన్నారని హరీశ్ గుర్తుచేశారు. ఇప్పుడు మీరు(కాంగ్రెస్ ప్రభుత్వం) ఇవ్వకపోతే మేము బాయ్కాట్ చేయాలా అని అడిగామన్నారు.

### 32 అంశాలపై చర్చించాలని కోరాం: బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

శాసనసభ సమావేశాలు కనీసం 20 రోజులైనా నిర్వ హించాలని కోరామన్నారు. 32 అంశాలపై చర్చించాలని కోరినట్లుగా వివరించారు. జనవరి 2 నుంచి 7 వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని వివరించారు. జనవరి 7న మళ్లీ బీఏసీ సమావేశం ఉంటుందని తెలిపారు. 2 రోజులు సమావేశాలు పెట్టి చేతులు దులుపుకోవటం సరికాదని వివరించారు.

## ఎమ్మెల్సీ సత్యంకు ధన్యవాదాలు
# తెలిపిన ట్రిబుల్ ఆర్ బాధితులు



చౌటుప్పల్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): బాధితుల గురించి అసెంబ్లీలో మాట్లాడినందుకు ఎమ్మెల్సీ చౌటుప్పల్ ఆర్ బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జరిగిన శాసన మండలి సమావేశంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నుండి సమాంతర దూరం తీసుకోకుండా కొన్ని బడా ఫార్మా కంపెనీలను కాపాడడానికి చౌటుప్పల్ మండలం, నారాయణపురం మండలంలలో 28 కిలోమీటర్ల దూరంలో తీసుకోవడం మూలంగా సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు ఓ ఆర్ ఆర్ రోడ్డు నుండి ఒక దగ్గర 25 కిలోమీటర్లు మరో దగ్గర 50 కిలోమీటర్లు మరికొన్ని ప్రాంతాల్లో 70 కిలో మీటర్లు తీసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని శాసనమండలి దృష్టికి తీసుకువచ్చారు. అలా కాకుండా ఓ ఆర్ ఆర్ రోడ్డు నుండి సమాన దూరం తీసుకుని ట్రిబుల్ ఆర్ రోడ్డు వెళ్లే రైతులకు అక్కడ బహిరంగ మార్కెట్లో ఏ రేటు ఉంటుందో ఆ రేటుకు మూడింతలు రేటు ఇవ్వాలని, లేకుంటే భూమికి భూమి ఇవ్వాలని కోరారు. కృతజ్ఞతలు తెలిపిన వారు ట్రిబుల్ ఆర్ బాధిత రైతులు చింతల దామోదర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, జాల వెంకటేశం, బద్దుల సుధాకర్, జాల శ్రీశైలం, బోరం ప్రకాశ్ రెడ్డి, మల్లేష్, సుర్కంటి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

- బిజెపిలోని కొందరు "లీక్ వీరులు" వీక్ కాక తప్పదు
- కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాల్సిందే
- అసెంబ్లీకి రావడం ఏదో గొప్ప విషయంలా చూపించడం సరికాదు
- బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్‌తో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు భేటీ




## వచ్చే నెలలో నితిన్ నబీన్
# తెలంగాణ పర్యటన

న్యూఢిల్లీ:భారతీయ జనతా పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా ని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా నితిన్ నబిన్ సిన్హా తెలంగాణలో మిగతా 2లో..

# 45 టీఎంసీలకు తగ్గించారా? లేదా?

- డీపీఆర్ వెనక్కి వచ్చి ఏడాది అయినా ఎందుకు పట్టించుకోలేదు
- తొమ్మిదిన్నరేళ్లలో ఆరున్నర లక్షల ఎకరాలకు పైగా నీరు ఇచ్చాం
- మంత్రి ఉత్తమ్ కు రేవంత్ రెడ్డి సహవాస దోషం
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే టి.హరీశ్ రావు చిట్ చాట్



హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): 15 రోజుల పాటు జరపాలని గట్టిగా పట్టుపట్టాం. వారం రోజులు జరిపి మళ్లీ బీఏసీ పెడతామని సభాపతి చెప్పారు. మాకు పీపీటీ కి అవకాశం ఇవ్వాలని కోరాం, ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గతంలో తనకు పీపీటీ అవకాశం ఇవ్వనందుకు బాయ్ కాట్ చేశామని భట్టి అన్నారు. మీరు ఇవ్వకపోతే మేము కూడా బాయ్ కాట్ చేయాలా అని అడిగాం.

రెండేళ్లలో ఆరు రోజులు మాత్రమే ప్రశ్నోత్తరాలు పెట్టారు. 2025 లో ఇప్పటి వరకు 15 రోజులు మాత్రమే సభ నడిపారు. కమిటీలు వేయాలని కోరాం. ప్రోటోకాల్ అంశాలను లేవనెత్తాం. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీలో ఉంటే, ఇవాళ అక్కడ క్రిస్మస్ సెలబ్రేషన్స్ పెట్టారు. ఎజెండా చాలా ఆలస్యంగా ఇస్తున్నారు, త్వరగా ఇవ్వాలని కోరాం. మిగతా 2లో..

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రణాళిక

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి



హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): గల్ఫ్ కార్మికుల సమస్యలను తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్‌లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నిధులు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాసన సభ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతీనెలా సుమారు 100 ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఉన్న మాతశిశు సంరక్షణను 50 పడకలకు పెంచాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఇప్పటికే గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేసిందన్నారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు.

సీఎం ప్రవాసి ప్రజావాణి ఫిర్యాదు కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని మిగతా 2లో..




# పత్తి రైతు చిత్తైపోయాడు

- అమిత్ షా మాట ఇచ్చి తప్పిండు
- తెలంగాణ భవన్లో బోథ్ నియోజకవర్గ పరిధిలో గెలిచిన నూతన సర్పంచుల ఆత్మీయ సన్మాన సమావేశంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది కానీ ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేరలేదు. రాబందు పాలన వచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక మంది రైతాంగం పండించే పత్తి పంట కొనుగోలు చేసే పరిస్థితి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లేదు. ఈ ముఖ్యమంత్రి వచ్చాక పత్తి రైతు చిత్తైపోయాడు. సోయా రైతులు పట్టించుకునే వాళ్ళు లేరు. ఇట్ల మొత్తం రాష్ట్ర రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రైతన్న మా పార్టీ హయాంలో రాజు లెక్క ఉండేవాడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ఆయన ఇంటి ముందుకు వచ్చేయి. అందుకే ఏనాడూ తెలంగాణలోని రైతన్న కేసీఆర్ మీద కోపంతో లేడు. రైతుబంధు ఇచ్చిన రైతు బీమా ఇచ్చినా, 7000 కేంద్రాలు పెట్టి కొనుగోలు పంట కొనుగోలు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# అనురాగ్ యూనివర్సిటీతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ అవగాహన ఒప్పందం

### స్ఫూర్తి ఆర్గనైజన్ వ్యవస్థాపకుడు కుంటోళ యాదయ్య

**మహేశ్వరం, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** అనురాగ్ యూనివర్సిటీ సామాజిక శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థల పరస్పర సహకార సంబంధాలతో ముందుకు సాగుతుందని యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్ కుమార్ అన్నారు. ఘట్కేసర్ సర్కిల్ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ తో స్ఫూర్తి ఆర్గనైజేషన్ పరస్పర అవగాహన ఒప్పంద పత్రాలను ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, డీన్ డాక్టర్ వి. విజయ్ కుమార్ లు సోమవారం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనతో.. సామాజిక... మార్పు కోసం మనం కార్యక్రమం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలలో అనురాగ్ యూనివర్సిటీ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.మల్లేష్, ప్రొఫెసర్ డి.నరేందర్ సింగ్, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశురాం, కె. సాయి సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూర లక్ష్మయ్య వర్ధంతి

### - ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వర్గీయ కూర లక్ష్మయ్య మూడవ వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా



ఖమ్మం కొత్తగూడెం జిల్లా సంవిధన్ అడ్వైజర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవే స్ చీస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పిసిసి మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి. రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కూర లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేశారని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఆయన కృషి నేటి కాంగ్రెస్ యువతరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ శెట్టి బాలయ్య యాదవ్ టక్కరి సత్య నారాయణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడురి నరసింహ మాజీ కౌన్సిలర్లు కుక్కదువ్వు సోమయ్య, మాజీ చైర్మన్ పోతాం శెట్టి వెంకటేష్, కైరం కొండ వెంకటేష్, సలావుద్దీన్, కూర శివ కుమార్, కూర సిద్దు రాజశేకర్ షాది ఖానా చైర్మన్ ఎజాస్ బీసీ సంఘం నర్సింహ ఎండీ అఖిల్ డాకూరి ప్రకాష్ సిహెచ్ విశ్వేశ్వరరావు, ఎండీ హమీద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలి

### - అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు: డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. సోమవారం నుంచి జరుగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోత్కూరులో బస్ డిపో లేకపోవడం వల్ల మోత్కూరుకు అనుసంధానంగా ఉన్న గుండాల, ఆత్మకూరు ( ఎం) అడ్డగూడూరు , తిరుమలగిరి, మండలాల విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసెంబ్లీ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి సుమారు 60 ఏళ్లు దాటిందన్నారు. అప్పట్లో వ్యవ సాయ రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని.... నేపథ్యంలో బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మించారని, ఈ బ్రిడ్జి ఒక్క (చిన్నగా) వరుసలో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ బిక్కేరు బ్రిడ్జి నల్లగొండబిబి వరంగల్ దగ్గర రహదారిగా ఉండటంతో ప్రజలు ఎక్కువగా ఈ ప్రాంతం నుంచే ప్రయాణిస్తుంటారని సభలో ప్రస్తావించారు. ఇక్కడ ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని సభ దిష్టికి తీసుకురాగా పై సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆ”యా మంత్రులు చెప్పారని సామేల్ తెలిపారు.

# చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు ఉంటారు కాబట్టి అధికారులు అన్ని ప్రశ్నలకు పారదర్శకంగా, పూర్తి సమాచారంతో సభకు హాజరై మంత్రులకు నేను వెంటనే సమాచారం ఇచ్చి సభ ద్వారా సంతృప్తికర సమాధానాలు వెళ్లేలా అధికారులు అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సభ జరిగే సమయంలో లైవ్ ప్రసారాల ద్వారా సభను రాష్ట్రంలోని ప్రజలే కాదు, దేశవ్యాప్తంగా ఉన్నవారు ఆసక్తిగా చూస్తారు బయట ప్రభుత్వం ఎంత విజయవంతంగా పరిపాలన అందిస్తుందో అదే తరహాలో సభలోను తన ప్రతిభను చూపాల్సిన అవసరం ఉంటుంది అందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఉభయ సభలకు సంబంధించిన సమాచారాన్ని అధికారికంగా ధ్రువపరుచుకోకుండా మీడియాలో ఇష్టారీతిన ప్రచురణ లేదా ప్రసారం చేస్తే అది చట్టసభల హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని సమావేశాలకు సంబంధించి మీడియాలో వచ్చిన సమాచారంపై సమాచార శాఖ అధికారులు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు.

### చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచేలా సభలు నిర్వహిద్దాం: మంత్రి శ్రీధర్ బాబు

చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచేలా ఉభయ సభలు నిర్వహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అందుకు అధికారుల నుంచి సంపూర్ణ సహకారం ఉండాలని ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే మీడియాలో వచ్చిన వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సభ్యులు ప్రశ్నలు లేవనెత్తితే మంత్రులు సమాధానం ఇచ్చేందుకు అధికారులు పూర్తి సమాచారంతో సభలో అందుబాటులో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. జీరో అవర్లో సభ్యుల ప్రశ్నలకు అవసరమైన సమాధానాలు అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధం చేయాలని, పెండింగ్ రిపోర్ట్స్, హామీలకు సంబంధించిన అంశాల పూర్తి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీ, కౌన్సిల్ కార్యదర్శులు ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ ఏవి ప్రాధాన్యం ఉన్న అంశాలు, ఏవి అప్రధాన్యమైన అంశాలు వివరిస్తారు అందుకు అనుగుణంగా అధికారులు వేఱు వెంటనే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కౌన్సిల్ సెక్రటరీ నరసింహ చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ తిరుపతి సీనియర్ అధికారులు వికాస్ రాజ్, దాన కిషోర్, జయేష్ రంజన్, రఘునందన్ రావు, శ్రీధర్, నదీమ్ అహ్మద్, శైలజ రమా అయ్యర్, యోగితారానా, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .





### ప్రముఖ వ్యాపార వేత్త మానేపల్లి జ్యువలర్స్ అధినేత మానేపల్లి మురళీ కృష్ణ జన్మ దినోత్సవం సందర్భంగా..

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అన్న సంతర్పణ

**హైదరాబాద్,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** ప్రముఖ వ్యాపార వేత్త మానేపల్లి జ్యువలర్స్ అధినేత మానేపల్లి మురళీ కృష్ణ జన్మ దినోత్సవం సందర్భంగా భారతీయ జీవిత బీమా ఏజెంట్ కౌటికే విటల్ హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అన్న సంతర్పణ కార్యక్రమం చేయడం జరిగింది.

అలాగే కేక్‌ను కట్ చేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీకృష్ణ తన సమీప బంధువైన ప్రియా గోల్డ్ యాజమాని బుక్క శ్రీనివాస్ వచ్చి అన్న సంతర్పణం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొక్క శ్రీనివాస్ కౌటికే విటల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా తమరు సంపాదించిన దాంట్లో కొంతమేరకు దానం చేయాలి అని తెలిపారు. అడ్వకేట్ మడిపల్లి రవి మాట్లాడుతూ కౌటికె విటల్ తమ పాలసీదారులకు విశేష సేవలు అంది స్తున్నారు.

తమ పాలసీదారుల జన్మదినోత్సవాలను పురస్కరిం చుకొని క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రోగులకు అన్న సంతర్పణం చేయడం అభినందనీయమనిఆయన తెలిపారు. భారతదేశంలో 26 జీవిత బీమా కంపెనీలలో ఇలాంటి సంప్రదాయం ఎక్కడా లేదు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ సర్కిల్‌లో 40 లక్షల నిధులు గోల్‌మాల్

### పాత భవనానికి నూతన డోర్లు,కిటికీలు,కుండీలు ఏర్పాటు చేసి 40 లక్షలు స్వా చేసినట్టు ఆరోపణలు

**మహేశ్వరం, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ బడంగ్పేట్ మున్సిపల్ ,పీఎం శ్రీ నిధి యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలకు 10 లక్షల 50వేల రూపాయల నిధుల ఖర్చుల పై పొంతనలేని సమాధానాలు చెప్తున్నా ప్రధానోపాధ్యాయుడు పాత బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం బాలాపూర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో నూతన టాయిలెట్ భవన నిర్మాణం కోసం 40 లక్షల రూపాయలను తీర్మానం చేయడం జరిగిందని బడంగ్ పేట్ సర్కిల్ క్లస్టర్ 1 అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు. బీజెపి నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించి నిధులదుర్వినియోగంపై ప్రధాన ఉపాధ్యాయులను ప్రశ్నిం చారు.

గతంలో ఉన్న పాత భవనానికి నూతనంగా కిటికీలు, డోర్లు, కుండీలు వేరుపాటు వేసి 40 లక్షల రూపాయలను కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు మింగేశారని రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

పీఎం శ్రీ నిధి యువజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 10 లక్షల 50 వేల రూపాయలను ఈ పాఠశాలకు కేటాయించడం జరిగిందని రామకృష్ణారెడ్డి తెలిపారు. 10 లక్షల 50 వేల రూపాయలు లెక్కల గురించి ప్రధాన ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెబుతున్నారని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు నిధులు ఇచ్చినట్టు చెప్తున్నారని కానీ ఇక్కడ ఉన్న ప్రధాన ఉపాధ్యాయులు మాత్రం పీఎం శ్రీ నిధుల కింద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలపడం జరిగిందని రామకృష్ణారెడ్డి వెల్లడించారు.

ఇప్పటి వరకు 2025 సంబంధించిన ఫండ్ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆ నిధులు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రశ్నించారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోలేదని గాలికి వదిలేసారని మండిపడ్డారు.

దయనీయ పరిస్థితులలో విద్యార్థులు,పాఠశాలలో ఉన్న మరుగు దొడ్లు, మూత్రశాలలు ఘోరమైన స్థితిలో ఉన్నాయని, విద్యార్థులకు సరియైన వాటర్ సౌకర్యం లేదని పాఠశాల ఆవరణంలో బీరు సీసాలు దర్శనమిస్తున్నాయని, మట్టి దిబ్బలు,






టాయిలెట్ల దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరియైన మూత్ర శాలలు లేకపోవడంతో వాటర్ తాగకుండా మూత్రం ఆపుకొనే పరిస్థితి వేరుపడిందని విద్యార్థుల ఆరోగ్యంతో పాఠశాల ఉపాధ్యాయుడు చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. నిధులను సొంత అకౌంట్లకు ట్రాన్స్ఫర్ చేయించుకొని నిధుల దుర్వినియోగనికి పాల్పడుతున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డిపై ఆరోపణలు, కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డి, 40 లక్షల నిధులు దుర్వి నియోగంలో కీలక పాత్ర పోషించాడని,పాత భవనాని కొత్తగా చూపించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

దామోదర్ రెడ్డి, వెనుక ఎవరెవరు ఉన్నారు ఎవరికి ఎంత ఎంత వాటా దక్కింది అన్నదానిపై దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బాలాపూర్ గ్రామ ప్రజలు మేయర్,డిప్యూటీ మేయర్ ను చేస్తే వీరు చేసిన అభివృద్ధి ఏమిటి??**

బాలాపూర్ గ్రామానికి సంబంధించిన వ్యక్తులను మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కట్టబెట్టారని అయిన ఇక్కడ పరిస్థితులు ఏమి మారలేదని ఎన్నిసార్లు గెలిపించిన ఇక్కడ ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని అభివృద్ధి చేయకుండా మాటలతో కాలం వెల్లదిస్తున్నారని మండిపడ్డారు. బాలాపూర్ గ్రామ ప్రజలు వీరికి అన్ని ఇస్తే ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశారని రామకృష్ణారెడ్డి, ప్రశ్నించారు.

నిధులు కేటాయిస్తున్నట్టు పత్రికలలో ప్రకటనలు ఇవ్వ టానికి మాత్రమే ఈ నాయకులు పనికి వస్తున్నారని,ఆచరణలో



అవి అమలు కావడం లేదని అన్నారు.ప్రధానోపాధ్యాయులు పై చర్యలు తీసుకోవాలి,

నిధుల దుర్వినియోగంపై ప్రధానోపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెబుతున్నారని ఖర్చు పెట్టిన ప్రతి పైస లెక్క చెప్పవలసిన బాధ్యత అతని పై ఉందని ఈ నిధుల దుర్వి నియోగంపై ఎవరి పాత్ర ఎంత అనే అంశం పై దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బీజెపి నాయకులు సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్, కళ్లెం లక్ష్మారెడ్డి, గుండె నాగార్జున సంపత్ రెడ్డి, రామిడి శేఖర్ రెడ్డి, క్యారాగారి అరవింద్ రామాచారి, జి మల్లేష్, వినోద్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, అవసరమైన కార్యాచరణ, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. సమిష్టికృషితో మరిన్ని మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.... వచ్చే నెలలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన జరగనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన ద్వారా తెలంగాణలో పార్టీ బలోపేతానికి మరింత వేగం పుంజుకుంటుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక కీలక అంశాలు, ప్రజా సమస్యలపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ప్రజల దృష్టిని మళ్లించేలా కొత్త కొత్త అంశాలను కావాలనే తెరపైకి తీసుకొస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నమని ఆరోపించారు.

ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాల్సిందేనని అన్నారు. అసెంబ్లీకి రావడం ఏదో గొప్ప విషయంలా చూపించడం సరికాదని పేర్కొన్నారు.

కేసీఆర్ సభకు రావడంపై గబ్బర్ సింగ్ జైలు నుంచి పారిపోయి వచ్చినట్లుగా హైప్ సృష్టించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.

బిజెపిలోని కొందరు “లీక్ వీరులు” వీక్ కాక తప్పదని, పార్టీ క్రమశిక్షణ, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా SIR (Special Intensive Revision) ప్రక్రియ తెలంగాణలో కూడా అమలవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాలకు సంబంధించిన అక్రమ ఓట్లు ఉన్నాయన్న విషయం వాస్తవమని పేర్కొన్నారు. అలాంటి దొంగ ఓట్లను తప్పనిసరిగా తొలగించాల్సిందేనని, స్వచ్ఛమైన ఓటరు జాబితాల ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు.

# పత్తి రైతు చిత్తైపోయాడు

(మొదటి పేజీ తరువాయి)

చేసిన అన్ని రైతన్న కోసమే చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్.

గోదావరి కృష్ణ నదుల పైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేశారు. కాళేశ్వరం కట్టి బ్రహ్మాండంగా



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90% పూర్తి చేశారు. అందుకే తెలంగాణ రాష్ట్రం పంజాబ్ వంటి రాష్ట్రాలను తలదన్ని దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా నిలిచింది. చూస్తుండగానే రెండు సంవత్సరాల కాలం అయిపోయింది కానీ కాంగ్రెస్ పార్టీ చేసింది ఏం లేదు. మరో రెండేళ్ల తర్వాత కచ్చితంగా మన పార్టీ అధికారంలోకివస్తుంది కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు.

ఎమ్మెల్యే అనిల్ యాదవ్ డబ్బులు దర్పం లేకపోవచ్చు పేదవాడు కావచ్చు కానీ మంచి క్యారెక్టర్ మంచి మనసున్న నాయకుడు. అలాంటి నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ పైన పార్టీ శ్రేణుల పైన ఉన్నది. బిజెపి సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీని తెరుస్తామని చెప్పి స్వయంగా అమిత్ షా మాట ఇచ్చి తప్పిందు. తెలంగాణతో పాటు అదిలాబాద్ జిల్లాకి తీవ్రంగా నష్టం చేస్తున్న బిజెపి పార్టీకి కాంగ్రెస్ మద్దతు పలుకుతున్నది.

కేంద్రంలోని కాటన్ కార్పొరేషన్ పత్తి కొనుకుంటే కాంగ్రెస్ పార్టీ ఏ రోజు నిలదీయలేదు.దీనిపైన కూడా మనమే రోడ్డు ఎక్కి ధర్నాలు చేయవలసి వచ్చింది. రెండు సంవత్సరాల కాలంలో రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయదు.. రైతులకు రైతుబంధు ఇవ్వదు ముసలి వాళ్లకు పెన్షన్లు ఇవ్వరు మహిళలకు రెండున్నర వేలు ఇవ్వరు.

తెలంగాణ లోని సబండ వర్గాలకు అభివృద్ధి సంక్షేమం అందించిన నాయకుడిపైన రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అక్రమ కేసులు ఆరోపణలు చేస్తున్నారు.గెలిచిన సర్పంచులు నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండు సంవత్సరాల తర్వాత వచ్చే మన ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాము. గ్రామాలకు వచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చే మెహర్బానీ కాద అది రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు గ్రామ సర్పంచులకు దక్కిన హక్కు. దాన్ని కాదనే అధికారం ఎవరికి లేదు అనే విషయాన్ని ఇప్పుడు గెలిచిన సర్పంచులు గుర్తుంచుకోవాలి.

### గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. కార్మికుల పిల్లల విద్యకు పెద్దపీట వేయాలన్నారు. సుమారు రూ.10 లక్షల మంది కార్మికుల పిల్లలు ఉన్న నేపథ్యంలో రానున్న విద్యా సంవత్సరానికి గురుకులాల్లో ప్రత్యేకంగా సీట్లు కెటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రవాసి భారతీయ దివస్ తరహాలో రాష్ట్రస్థాయిలో ప్రవాసి తెలంగాణ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కార్మికులను సత్కరించి, వారి సమ స్యలు వినడంతో మనోధైర్యం కల్పించవచ్చని, టీఓఎమ్‌సీఓఎమ్, న్యాక్ సంస్థలనుమరింత బలోపేతంగా చేయాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి తీసుకువెళ్లారు. గల్ఫ్‌వలస తాత్కాలికమైనదని గల్ఫ్ ఎన్ఆర్ఐల కుటుంబా లకు సంబంధించిన రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులను సులభతరం చేసి, ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. గల్ఫ్ కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారారని, వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# 45 టీఎంసీలకు తగ్గించారా? లేదా?

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్ అని బోర్డులు పెట్టారు కానీ, అసెంబ్లీ పని దినాలు ఫాలింగ్. సమావేశాల్లో చర్చ కోసం 15 అంశాలు ఇచ్చాం, అవకాశం ఇస్తామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ కు రేవంత్ రెడ్డి సహవాస దోషం పట్టినట్లు ఉంది. ఉత్తమ్ బయటపెట్టిన బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జీఓ 90 టీఎంసీలు స్పష్టంగా ఉంది. 45 టీఎంసీలకు తగ్గించారా? లేదా? డీపీఆర్ వెనక్కి వచ్చి ఏడాది అయినా ఎందుకు పట్టించుకోలేదు, ఇవాళ్టికీ కూడా మళ్ళీ పంపలేదు. మేము ఏడు అనుమతులు తీసుకొచ్చాం, రెండేళ్లలో ఒక్క అనుమతి తీసుకొచ్చారా? గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి కాంగ్రెస్‌నేతలు ప్రాజెక్టును అడ్డుకున్నారు, పాలమూరు ద్రోహులు. ప్రాజెక్టు పనులు ఆగకూడదని తాగునీటి పనుల పేరిట పనులు కొనసాగించాము. 90 టీఎంసీలకు డీపీఆర్ ఇచ్చి ఏడు అనుమతులు తీసుకొచ్చాం. రెండు టీఎంసీల కోసం రెండు టన్నెల్లు మేమే తవ్వాం, పనులు చేశాం.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## డ్రైనేజ్ మట్టితీత పనులను పరిశీలించిన
# కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మధుర నగర్ లోని సోమవారం డ్రైనేజీ మట్టితీత పనులను స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికుల నుండి డ్రైనేజీ ఓవర్ ఫ్లో వస్తుందని ఆమె దృష్టికి తీసుకురాగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో కాకుండా మట్టితీత పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకి మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు జాకీర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం తరలించొద్దు

### -డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, సర్కిల్ ఆఫీస్ మరియు జోనల్ ఆఫీస్‌లు ఇక్కడే కొనసాగించాలని, వేరే ప్రాంతానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించవద్దని కోరుతూ సర్కిల్ డిప్యూటీ



కమిషనర్ సురేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సర్కిల్ మహనీయుల జయంతుల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ సహా పలువురు నాయకులు డిప్యూటీ కమిషనర్‌ను కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు. సర్కిల్ కార్యాలయాన్ని ఇక్కడే కొనసాగించడం ప్రజలకు ఎంతో అవసరమని, కార్యాలయం తరలిస్తే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వారు తెలిపారు.

## మైలార్‌దేవుపల్లి నూతన సీఐ సత్యనారాయణను
# సన్మానించిన సోమ శ్రీనివాస్ గుప్త

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మైలార్ దేవు పల్లి పోలీస్ స్టేషన్‌లో ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సత్యనారాయణకి సోమ శ్రీనివాస్ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు శాలువాతో





సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాయిడు, ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు కిషోర్, జగన్, సురేష్, దుర్గాప్రసాద్, కృష్ణ, శ్రీనివాస్, జగ్గు తదితరులు పాల్గొన్నారు. నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి..

### భర్త కళ్ల ముందే విషాదం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ మూన్ రాక్ అపార్ట్‌మెంట్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. లిఫ్ట్ గుంతలో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన స్థానికులను కలచి వేసింది. భర్త కళ్ల ముందే లిఫ్ట్ గుంతలో పడి తీవ్రంగా గాయపడిన మహిళను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.



# పోలీస్ కమిషనరేట్ల విభజనపై పునరాలోచన అవసరం : ఎడ్లకాడి సూర్యం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** పోలీస్ కమిషనరేట్ల పరిధుల విభజన సక్రమంగా జరగడం లేదని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతుల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాలు గ్రామీణ వాతావరణం కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయని, అటువంటి ప్రాంతాలను హైదరాబాద్ కమిషనరేట్‌లో కలపడం వల్ల పట్టణ చట్టాలు (అర్బన్ అక్ట్స్) అమలులోకి వచ్చి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఏదైనా సమస్యపై ఫిర్యాదు చేయాలంటే ప్రజలు జూబ్లీహిల్స్‌లో ఉన్న కమిషనర్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోందని, ఇది గ్రామీణ ప్రాంత ప్రజలకు చాలా భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ పట్టణానికి అతి సమీపంలోనే ఉన్న నేపథ్యంలో, ప్రత్యేక పోలీస్ కమిషనరేట్ అవసరం మరింత స్పష్టమవుతోందన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని కోరుతూ, రాజేంద్రనగర్, మహేశ్వరం, షాద్‌నగర్ నియోజకవర్గాలను కలుపుతూ 'శంషాబాద్' పేరుతో కొత్త పోలీస్ కమిషనరేట్‌ను ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని



విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై వీలైనంత త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తామని ఎడ్లకాడి సూర్యం పత్రికా ముఖంగా తెలిపారు.



## ఆర్థిక సాయం అందజేసిన
# ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

**వలిగొండ, డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలో వెలువర్తి గ్రామానికి చెందిన గట్టు రాములమ్మ మరణించారు. వీరిది చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే వారి దశదినకర్మకి సోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5000/-రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ,వెలువర్తి గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శాలిగ్రామ వేంకటేశ్వర ఆలయంలో
# వైకుంఠ ఏకాదశి వేడుకలకు సర్వం సిద్ధం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ గోదా సమేత శ్రీ శాలిగ్రామ వేంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. మార్గశిర మాస శుక్ల పక్ష ఏకాదశిని పురస్కరించుకుని భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకుంటే పాప విముక్తి కలిగి మోక్షప్రాప్తి లభిస్తుందనే నమ్మకంతో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఆవరణలో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, త్రాగునీరు మరియు ప్రసాద పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పవిత్ర దినాన స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు, విష్ణు సహస్రనామ పారాయణం మరియు దీపారాధన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వైకుంఠ ఏకాదశితో పాటు జనవరి నెలలో ఆలయంలో పలు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.





?జనవరి 1 (నూతన సంవత్సరం) శ్రీవారికి వివిధ రకాల పుష్పమాలికలతో లక్ష పుష్పార్చణ సేవ.?జనవరి 11 (ఉదయం 9:00 గంటలకు): 108 గంగాళాలతో స్వామివారికి నివేదన ఇచ్చే కుడారై కార్యక్రమం.జనవరి 14 (సంక్రాంతి) అత్యంత వైభవంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం.వైకుంఠ ఏకాదశి పర్వదినాన భక్తులందరూ తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ శాలిగ్రామ వేంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ పనితీరుపై బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్ల విమర్శలు

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** ఆర్యవైశ్య కార్పొరేషన్ పనితీరుపై బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఉప్పల్ భగత్, హైదరాబాద్‌లో కోట్ల రూపాయల విలువైన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్యవైశ్య మహాసభ కమిటీకి కేటాయించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.



ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు తగిన విధంగా నిధులు విడుదల కాలేదని, గత రెండు సంవత్సరాలుగా ఈ వర్గానికి ప్రభుత్వం చేసిన సహాయం ఏమిటో స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 2014, 2018, 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఆర్యవైశ్య అభ్యర్థికీ సీటు కేటాయించలేదని విమర్శించారు. ఈ విషయాలపై ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాతమ్మ స్పందించాలని కోరారు..ఆర్యవైశ్య కార్పొరేషన్ పదవి ద్వారా వర్గానికి గణనీయమైన ప్రయోజనం చేకూరలేదని, పదవీ కాలం ముగిసే దశలో రాజకీయ డ్రామాలు చేస్తున్నారని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు రూపారెడ్డి, బిందు, దేవిప్రియ, అనుషా, అంజలి, రేఖ, పద్మారెడ్డి, సత్యవేణి, సత్యదేవి తదితరులు పాల్గొన్నారు.




## మణికొండలో త్రాగునీటి సమస్యపై
# జలమండలి అధికారులకు వినతి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ పాత గ్రామం, దుర్గా నగర్ కాలనీలో గత వారం రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధిత జలమండలి అధికారులను కలిసి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జలమండలి అధికారులు సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, సాధ్యమైనంత త్వరగా దుర్గా నగర్ కాలనీలో త్రాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం అందజేత కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, బండమీది మల్లేశ్, సంతోష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వారికి సంఘీభావంగా సీతారాం ధూళిపాళ, మాజీ కౌన్సిలర్ పద్మారావు, ఉపేందర్‌నాథ్ రెడ్డి, సముద్రాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గడిచిన రెండు సంవత్సరాలలో
# మీ అభివృద్ధి ఎక్కడ...?

- BRS పార్టీ అడ్డగూడూర్ పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి
- ఎమ్మెల్యే, ఎంపీ చెంచాలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- తెలంగాణ జాతిపిత కేసీఆర్ గురించి మాట్లాడే అంత స్థాయి ఏ మాత్రం మీది కాదు
- మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ గురించి మాట్లాడే భాష అహంకార , నీచపు బుద్ధి మార్చుకోవాలి

**అడ్డగూడూర్, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** అడ్డగూడూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో BRS పార్టీ అడ్డగూడూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి మాట్లాడుతూ... కొంతమంది రాజకీయ నిరుద్యోగులు, ఎమ్మెల్యే, ఎంపీ గార్ల దగ్గర చెంచగిరి చేసేవాళ్ళు నోరు అదుపులో పెట్టుకొని జ్ఞానంతో మాట్లాడాలి పదవులు లేకున్న నలుగురిని వేసుకొని నోటికివచ్చినట్లు మాట్లాడతాం అంటే ఊరుకునేది లేదు తస్మాన్ జాగ్రత్త అని హెచ్చరించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ అస్థిత్వ యాసను ప్రపంచం నివ్వెరపోయేలా వెలుగెత్తి చాటిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ , హైద్రాబాద్ మహానగరాన్ని ప్రపంచ ఐటీ సంస్థలు మన తెలంగాణ వైపు చూసేలా చేసిన మహోన్నతమైన వ్యక్తి కేటీఆర్ , తెలంగాణ ప్రత్యేక ఉద్యమ చరిత్రలో ఉద్యమానికి అహర్నిశలు ముందుకు సాగించిన నాయకుడు హరీష్ రావు , ఉస్మానియా ఉద్యమ కెరటం, తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకువచ్చిన నాయకుడు బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చిన తుంగతుర్తి నియోజకవర్గం రైతు బాంధవుడు గాదరి కిషోర్ కుమార్ గురించి అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదు రాజకీయ నిరుద్యోగుల ఉన్న మీరు మీ ఎమ్మెల్యే, ఎంపీలా దగ్గర చెంచగిరి చెయ్యండి కానీ పార్టీలో ఏ మాత్రం స్థాయి లేని మీరు నలుగురిని పక్కన వేసుకొని టీపిసిసి నాయకులం అని చెప్పుకుంటూ మీ స్థాయిని మర్చిపోయి మాట్లాడటం సిగ్గుచేసి మీరు




మాట్లాడే భాష తీరు మారకపోతే తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు మీరు ఎక్కడ కనిపించిన తన్ని తరిమేస్తారు అనే విషయం మర్చిపోవద్దు అని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజారి సైదులు , బాబు మహాజన్ , గూడెపు పరమేష్, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి , గజ్జెల్లి రవి , గూడెపు పరమేష్, గూడెపు మహేష్ , కూరుకుల పున్నం, బోయపల్లి కంట్లం,కంచి మచ్చగిరి , కురిమిండ్ల కరుణాకర్,, గూడెపు సురేష్, గజ్జెల్లి బాబు, ఎలిజాల దయాకర్ , కుథాటి గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు
# కృతజ్ఞతలు

### - రెబ్బాసు రాములు

**రామన్నపేట, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** శీతాకాల అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఏరియా హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా మార్చాలని అసెంబ్లీలో మాట్లాడడం చాలా మంచి విషయమని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాస్ రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు శిలాఫలకం వేసినారు, కానీ నిధులుకేటాయించకపోవడం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఏరియా హాస్పిటల్‌గా మార్చినది. దురదృష్టం ఏమిటంటే నేటికైనా పేరుకే బోర్డుపైన రామన్నపేట ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతున్నది కానీ రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది.




నేటికైనా అసెంబ్లీలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని మాట్లాడడం చాలా గొప్ప విషయమని 2026 సంవత్సరంలో నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉంటే తప్పకుండా అసెంబ్లీలో రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు కొరకు మద్దతు ఇవ్వాలని వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపినారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# సిపిఎం ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**నంద్యాల నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర నాయకులు**





**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని అందుకోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నంద్యాల నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.

సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పాలన పై అవగాహన మరియు అభినందన సభలో నంద్యాల నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా నంద్యాల నరసింహ రెడ్డి గారి మాట్లాడుతూ నేడు గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికలలో బూర్జువ పార్టీలు విచ్చలవిడిగా డబ్బును, మద్యాన్ని పంపిణీ చేస్తూ కులం ,మతాన్ని ప్రేరేపిస్తూ అన్ని రకాల ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలుస్తున్నారని దానికి భిన్నంగా జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచులుగా సిపిఎం నాయకులు ప్రత్యేకంగా జిల్లాలో నిలిచారని అలా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవి అనేది ప్రజలకు సేవ చేసే దారి చూపే ఒక మార్గమని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఇంటి నుండి కాకుండా గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి పాలన కొనసాగించాలని సూచించారు. పనిచేయని అధికారులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అందుకోసం ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు.గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలో మతసామరస్యాన్ని పెంపొందించాలని కనీస అవసరాలు అయినా తాగునీరు ,పారిశుద్ధ్యం, రహదారులు మొదలగు ప్రాథమిక అవసరాలను ప్రజలకు తీర్చాలని సూచించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో జిల్లాలో ఏడు సర్పంచులు 11 ఉప సర్పంచ్ 99 వార్డ్ మెంబర్లను ప్రజలు గెలిపించుకున్నారని గెలిచిన సిపిఎం సభ్యులకు శుభాకాంక్షలు, గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని గ్రామాలలో యువతను సరైన మార్గంలో నడిపించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యత తీసుకోవాలని రాజకీయాలకి అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ధూపాటి లక్ష్మీ వెంకటేష్, పల్లెర్ల అంజయ్య , రాయపురం సురేష్ ,పైళ్ల సంధ్యారాణి, కరకంటి కమలమ్మ ,బొడ్డుపల్లి వెంకటేష్, గట్టు నరసింహాలతో పాటు 11 మంది ఉపసర్పంచులను 99 మంది వార్డు మెంబర్లను సిపిఎం జిల్లా నాయకత్వం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల రాజు ,కల్లూరి మల్లేశం ,దాసరి పాండు, కొమటిరెడ్డి చంద్రారెడ్డి, సిరిపంగి స్వామి ,దయ్యాల నరసింహ , బొలగాని జయరాములు, మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## రవాణామంత్రి, శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన గీత పనివారల సంఘం నాయకులు

**మోత్కూరు: డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య )** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ లను సోమవారం నాడు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. మోత్కూరు పట్టణ కేంద్రంలో గీతా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన దివంగత బొమ్మగాని



ధర్మభిక్షం గౌడ్ విగ్రహ ఆవిష్కరణ లకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల నరేష్, . గీత సొసైటీ డైరెక్టర్ ఎడ్ల చంద్రయ్య, లోడే యాదయ్య, గనగాని శ్రీశైలం తదితరులు మంత్రి ,డిప్యూటీ స్పీకర్ కలిసిన వారిలో ఉన్నారు.

# జూకంటి మదుని సన్మానించి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్

**పార్టీని బలోపేతం చేస్తు వార్డు అభివృద్ధికి కృషి చేస్తా :12 వవార్డు మెంబర్ జూకంటి మధు**



**మోటకొండూరు, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** యువజన కాంగ్రెస్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రజా ప్రతినిధులు గా గెలవడం గర్వంగా ఉందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉప అధ్యక్షుడు గా మండలంలో యువకుల సమస్యలపై కొట్లాడి ఇటీవలి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మోటకొండూరు 12 వార్డు సభ్యులుగా పోటీ చేసి బారి మెజారిటీ తో గెలిచిన జూకంటి మదునీ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ , అసెంబ్లీ అధ్యక్షుడు మంగ కిరణ్ లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని అన్నారు. జూకంటి మదు మాట్లాడుతూ నా సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ గా సీటు ఇవ్వడం అలాగే మా వార్డు సభ్యులు నన్ను నమ్మి గెలిపించడం సంతోషంగా ఉందన్నారు.నా మిద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తు నా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందుస్తానని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులను సన్మానించి జిల్లా అద్యక్షుడుకి,జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ మహేష్,రేగు రమేష్, ఆలేటి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎమ్మెల్యే మోత్కూరుకు ఎమ్మెల్సీ రాక



**మోత్కూరు: డిసెంబర్ 29 ( వార్తా వేదిక సూర్య)** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు మండల, ఎంఈఓగా పనిచేస్తున్న తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఈనెల 31న పదవీరమణ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి డీఈవో సత్యనారాయణ, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్, ప్రొఫెసర్ వందేమాతరం శ్రీనివాస్ హాజరవుతున్నారని ఎంఈఓ తీపి రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

# యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది..

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..**






**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకంలో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు.

వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగుతుందని, యాప్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, నీలిమ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆశీర్వాదం తీసుకున్న రఘుపతి

**మోత్కూరు: డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి బి.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెందిన చెడిపల్లి రఘుపతి జన్మదినం సందర్భంగా సోమవారం నాడు సూర్యాపేట




జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రఘుపతికి స్వీట్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కిషోర్ కుమార్ ఆశీర్వదించినట్లు రఘుపతి తెలిపారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్. నియోజకవర్గ నాయకులు కందుకూరి ప్రవీణ్, తొంట భాస్కర్ ,చుక్క వెంకన్న తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ..



**భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సోమవారం పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గౌస్ కొండ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి మృతి చెందడంతో పెద్దగూడెంలోని వారి గృహాని కి వెళ్లి పరామర్శించారు.

అలీ నగర్ లోని సీత మల్లయ్య , జూలూరులోని కొత్తపల్లి జంగయ్య, మేకల మల్లారెడ్డి. పురపాలక



కేంద్రంలోని బీసీ కాలనీలోని పున్న రామచంద్రం , బుగ్గ స్వామి, భీమనపల్లిలోని నాంపల్లి నరసింహ, కలుకూరి అరుణ, వంకమామిడి లోని మచ్చ సురేష్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు .

ఆయనతోపాటు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బి ఆర్ ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు చేరాల చిన్న నరసింహ, ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్, మాజీ కౌన్సిలర్ గుండు మధు , సర్పంచ్ లు సామ రవీందర్ రెడ్డి, కర్నాటి వరలక్ష్మి పాండు, మాజీ సర్పంచులు బత్తుల శ్రీశైలం గౌడ్, ఫకీరు సుధాకర్ రెడ్డి, యాకరినరసింహ, గుర్రం విట్టల్, ఉప సర్పంచ్ అవనిగంటి బాలరాజు, కొమురి విజయ్, నాయకులు చింతకింది కిరణ్, మంగళపల్లి శ్రీహరి , అయిత రాజు బిక్షపతి,మక్బుల్, సురివి కాటంరాజు, సిద్దగో ని లింగస్వామి, వాకిటి మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలుకూరి పాండు,కలుకూరు శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, నల్ల శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణ మందుల సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి

**-సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్**

**నాంచారిపేటలో నట్టలు నివారణ మందుల పంపిణి**

**పాల్గొన్న బీరప్ప గొర్రెల కాపరి సంగం" అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం**


**మోటకొండూరు/వార్త వేదిక సూర్య:** ప్రభుత్వం సరఫరా చేస్తున్న గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులను సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని నాంచారి పేట గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కోసం మందుల వ్యాక్సిన్ లు పంపిణీ చేయగా కార్యక్రంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న "బీరప్ప గొర్రెల కాపరి సంగం" అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను చూసుకోవాలన్నారు. గొర్రెల మేకల యజమానులు నట్టల నివారణ కొరకు వ్యాక్సిన్ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ మహేందర్ యాదవ్, అనిత, ఉప సర్పంచ్ గంధ మల్ల రేణుక, కప్పే స్వామి, బెల్లీ జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ కప్పే మల్లేష్, గంధ మల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు ఉప సర్పంచ్లకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బోధి ధర్మ యోగ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచ్‌లను సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. నూతన పాలకవర్గాలు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోది ధర్మ యోగ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీత భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ఉపాధ్యక్షులు లింగస్వామి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శి బాలరత్నం, రాజశేఖర్, ప్రతినిధులు సంగం చంద్రయ్య, చిలువేరు బాల నరసింహ, క్యామ విష్ణుమూర్తి , రుద్ర శ్రీశైలం, జింకల యాదగిరి, చంద్రశేఖర్ , విష్ణు,మల్లేష్, యాదగిరి, పరమేష్ , వెంకటేష్ రాజు, భాను ప్రకాష్, జగదీష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.




## కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** అడ్డ గూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ, ఆ గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం నల్లగొండ పట్టణంలోని ఆర్ఎం కార్యాలయంలో ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచరపల్లి గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు



మందుల సామేలు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రీజినల్ మేనేజర్ కి లెటర్ రాయడం జరిగిందని ప్రజల సౌకర్యార్థం గట్టుసింగారం, కంచనపల్లి గ్రామాల నుండి వెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై తాము ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ని కలిసి కంచన పెల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని దీనిపై ఆర్ ఎం వెంటనే స్పందించి కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ బెల్లి శ్రీకాంత్ యాదవ్. మాజీ ఎం పి టి సి ఎస్. కే జహంగీర్. వార్డ్ మెంబర్లు చేపూరి అనిల్, చెడే నాగేష్, చెడే కిషోర్, సల్ల లింగయ్య తదితరులున్నారు.

## ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం కొరకు గ్రీవెన్స్ డే

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** జిల్లా ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై, ప్రజల నుండి వచ్చిన దాదాపు 42 వివిధ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, సైబర్ నేరాలు, ఇతర పోలీస్ సంబంధిత సమస్యలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,



"ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రతి అర్జీపై చట్టపరంగా న్యాయమైన చర్యలు తీసుకుంటా మని, ప్రజలు పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు.గ్రీవెన్స్ డే కు హాజరుకాలేని వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా ఆన్‌లైన్ ద్వారా తెలియజేయవచ్చని ఎస్పీ సూచించారు.

## ఆన్లైన్‌లో నమోదు కోసం అవకాశం ఇవ్వాలి

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** నల్గొండ మండలం అన్నేపర్తి గ్రామానికి చెందిన సుమారు 40 మంది ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఆన్లైన్‌లో అధికారులు నమోదు చేయకపోవడంతో తమకి గృహ జ్యోతి, గ్యాస్



సబ్సిడీ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం లేదని, ఆన్లైన్ లో నమోదు కోసం అవకాశం ఇవ్వాలని అన్నెపర్తి గ్రామ సర్పంచ్ మేకల పల్లవి అరవింద్ రెడ్డి, ఉప సర్పంచ్ శైలజ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు , సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలియజేశారు.

## పోగొట్టుకున్న బ్యాగును సీసీ కెమెరాలు ద్వారా ఛేదించి అందించారు

**- డి ఐ నాగార్జున రెడ్డి**

**ఎల్ బి నగర్, డిసెంబర్29(వార్త వేదిక సూర్య):** సోమవారం 12:15 గంటల సమయంలో తిప్పన జ్యోతి భర్త వెంకటరెడ్డి, వయసు:40 సంవత్సరాలు,వృత్తి: గృహిణి, నివాసం:ఖమ్మం గారు ఖమ్మం లో బస్ ఎక్కి, ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ లోని–నర్సింగ్ షాపింగ్ మాల్ వద్ద దిగి ఒక ప్యాసింజర్ ఆటోను ఎక్కి అందులో ఒక తులం నల్లపూసల దండ రెండు గ్రాముల బంగారు గాజులు విలువైన పట్టు చీరలు కలిగిన బ్యాగును మర్చి పోయి, సెంట్రల్ బ్యాంక్ కాలనీ ఎల్బీనగర్ వద్ద దిగినారని ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్ నందు సోమ వారం ఫిర్యాదు చేయగా




వెంటనే క్రైమ్ ఇన్స్పెక్టర్ డిఐ నాగార్జున రెడ్డి గారు, ఒక టీం ఫార్మ్ చేసి, ఎఫర్ట్ చేసి సీసీ కెమెరాల ద్వారా ఆటోను గంట వ్యవధిలో ఛేదించి ఆ బ్యాగును మరియు బ్యాగులోని వస్తువులను డిఐ బాధితురాలికి పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అనంతరం బాధితులు జ్యోతి ఆమె భర్త వెంకటరెడ్డి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల - పెద్దకాపర్తి ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతంలో

# ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ అధికంగా ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎన్.హెచ్ 65 జాతీయ రహదారి చిట్యాల,పెద్దకాపర్తి పరిధిలో కొనసాగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు, హైవే ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చిట్యాల – పెద్దకాపర్తి ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న పనులు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, వాహనాల రాకపోకలను పరిశీలించారు. పండుగ రోజుల్లో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, ప్రజల భద్రతే ప్రథమ లక్ష్యంగా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా సర్వీస్ రోడ్లపై ట్రాఫిక్ మళ్లించడంతో కొన్ని ప్రాంతాల్లో గుంతలు ఏర్పడి, రోడ్లు దెబ్బతినడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జిల్లా ఎస్పీ గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సూచికలు ఏర్పాటు



చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను నియమించడం, అవసరమైన చోట్ల డైవర్షన్ మార్గాలను స్పష్టంగా సూచించడం, రాత్రి వేళల్లో సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పండుగ రోజుల్లో ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్త య్యేలా సంబంధిత రోడ్డు నిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకొని




ప్రజలకు ఇబ్బందులు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్సై మధుబాబు రోడ్డు సంబందించిన ఇంజనీర్లు తదితర అధికారులు, పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు...

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని ,అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో యూరియా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు.ఈ రబీ సీజన్లో నల్గొండ జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాం కాగా, ఇప్పటివరకు రైతులు 35378 మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని తెలిపారు. మండలాలలో ప్రస్తుతం 2730.9 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అంతేకాక 10,527 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకు కూడా అందుబాటులో ఉందని ,మొత్తం 13936 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,ఇంకా అవసరమైన యూరియా ను ఇండెంట్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు పంపిస్తున్నదని కలెక్టర్ వెల్లడించారు.యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ




యూరియాను అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా 5 సంవత్సరాల పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు యూరియా కై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆన్లైన్లో యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునేందుకు ఎలాంటి సమస్యలు లేవని, ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు రైతులకు సహకరిస్తారని తెలిపారు. కౌలు రైతులు సైతం ఈ యాప్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. యూరియాకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన టోల్



ఫ్రీ నెంబర్ 1800425142 కు లేదా రాష్ట్రస్థాయిలోని హెల్ప్ లైన్ నెంబర్ 1800 5995779 ను సంప్రదించవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని,ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే .సుభాషిని తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బ్యాంకులలో ప్రజలు ,ప్రభుత్వ శాఖలు నిర్వహించని బ్యాంక్ అకౌంట్లలో సుమారు 66 కోట్ల రూపాయలు ఉన్నాయని, అందులో ప్రభుత్వ శాఖలకు సంబంధించి 20 కోట్ల రూపాయలు ఉండగా, తక్కినవి ప్రజలకు సంబంధించిన వినియోగించని ,మరిచిపోయిన ఖాతాలు ఉన్నాయని ,వాటిని సాధ్యమైనంత త్వరగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. యూరియా పంపిణీకి సంబంధించి ఎక్కడ వివాదాలు రాకుండా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు .యూరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

పత్తి కొనుగోలుకై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు



పరిష్కరించాలని, ఎక్కడైనా సమస్య వస్తే అవసరమైన చోట రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలోనే జిల్లాకు రవాణా కమిషనర్ రానున్నారని, ఈ సందర్భంగా జిల్లాలో చిట్యాల అండర్ పాస్,రహదారుల పై ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితరు అంశాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, పెద్దవూర ప్రాంతాలలో అన్ని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో ఈసీఐఎల్ సహకారంతో ఏర్పాటు చేయనున్న అల్ట్రా సౌండ్ మిషన్లు, ఇటీవల దివ్యాంగులకు పంపిణీ చేసిన ట్రై సైకిల్స్



తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కాగా ఈ సోమవారం మొత్తం( 97) ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (46) రెవెన్యూ శాఖకు సంబంధించి (51) ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

## జిల్లాలో చైనీస్ మాంజ వినియోగం,

# విక్రయంపై సంపూర్ణ నిషేధం

**విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు - జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** జిల్లాలో చైనీస్ మాంజ (నైలాన్/ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమాదకర మాంజ) వినియోగం, నిల్వ, విక్రయాలపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘించే వ్యాపారులపై ఎలాంటి సడలింపు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.చైనీస్ మాంజ కారణంగా చిన్నపిల్లలు, యువకులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా మెడ, ముఖం, చేతులకు ప్రాణాంతక గాయాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా పక్షులు, విద్యుత్ తీగలు, ప్రజా ఆస్తులకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు. చైనీస్ మాంజ విక్రయాలు పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, దుకాణాలు, గోదాములు, తాత్కాలిక స్టాళ్లు, రహస్య నిల్వలు మరియు ఆన్‌లైన్ విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

తనిఖీల్లో చైనీస్ మాంజ విక్రయాలు లేదా నిల్వలు బయటపడితే మాంజను వెంటనే స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు.అలాగే నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు, దుకాణాలు



మరియు గోదాములను సీజ్ చేయడానికి రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు చైనీస్ మాంజ అందించినా, బహిరంగ ప్రదేశాల్లో చట్ట విరుద్ధంగా మాంజ ఎగరేసినా లేదా ప్రమాదాలకు కారణమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. చైనీస్ మాంజ విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్కడైనా తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖకు ప్రధాన లక్ష్యమని, చైనీస్ మాంజ విష యంలో చట్టం అమలు ఖచ్చితమని, ఎలాంటి మినహాయింపులు ఉండవని జిల్లా ఎస్పీ తేల్చిచెప్పారు.



# గట్టుప్పలలో కుక్కల బెడద

**వేరే ప్రాంతంనికి తరలించాలని సర్పంచ్ కు స్థానికుల విజ్ఞప్తి**

**గట్టుప్పల, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో కుక్కల బెడద రోజు రోజుకు తీవ్రమవుతుంది ప్రజలు బయటికి రావడానికి జంకుతున్నారు. కుక్కలు మందలు మందలుగా తిరుగుతూ భయాందోళనకు గురిచేస్తూ గాయపరుస్తున్నాయి రహదారుల వెంట వెళ్లే ద్విచక్ర వాహనలపై వెంబడిస్తుడడంతో వారు ప్రమాదల బారిన పడుతున్నారు. కుక్కలను వేరే ప్రాంతనికి తరలించాలని గ్రామ సర్పంచ్ ను స్థానికులు కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



- మాళవిక

## అప్పటి నుంచే ప్రభాస్‌పై క్రష్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాలో యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ఒక హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. ఇప్పుడు సంక్రాంతికి థియేటర్స్ లో సందడి చేయనున్నారు. 2026 జనవరి 9వ తేదీన వరల్డ్ వైడ్ గా ది రాజా సాబ్ మూవీ రిలీజ్ కానుండగా.. మాళవిక మోహనన్ ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆ సమయంలో ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకుంటుండగా.. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతూ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ కోసం మరోసారి మాట్లాడారు. బ్లాక్ బస్టర్ హిట్ బాహుబలి మూవీ నుంచి ప్రభాస్ పై తనకు క్రష్ ఉందని మాళవిక మోహనన్ తెలిపారు. ప్రస్తుతం ఆ కామెంట్.. నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. అంతకుముందు మరికొన్ని ఇంటర్వ్యూల్లో కూడా డార్లింగ్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అమ్మడు. బాహుబలి మూవీ చూసిన తర్వాత తాను ప్రభాస్ కు పెద్ద ఫ్యాన్ గా మారానని తెలిపిన ఆమె.. ఆయనతో తెలుగులో డెబ్యూ చేయాలని కలలు కన్నానని కూడా చెప్పారు. ఆయనతో కలిసి పని చేయాలనే కోరిక మనసులో బలంగా ఉండేదని పేర్కొన్నారు. ఇప్పుడు ది రాజాసాబ్ మూవీతో ఆ కల నెరవేరిందని మాళవిక సంతోషం వ్యక్తం చేశారు. అయితే బాహుబలి మూవీ ప్రభాస్ ను కేవలం ఒక స్టార్ గా మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నటుడిగా నిలబెట్టిందని కొనియాడారు. డార్లింగ్ యాక్టింగ్, వినయం, పని పట్ల నిబద్ధత తనను ఎంతో ఆకట్టుకున్నాయని చెప్పారు. ఆ కోరికతోనే ఆయనతో వర్క్ చేయాలని సలార్ టైమ్ లో చాలా ట్రై చేశానని వెల్లడించారు. సలార్ సినిమా సమయంలో దర్శకుడు ప్రశాంత్ నీల్ ను కలిసి మాట్లాడానని, ఆ ప్రాజెక్ట్‌లో భాగం కావాలనే ఆశతో ప్రయత్నం కూడా చేశానని తెలిపారు. కానీ కొన్ని కారణాల వల్ల అప్పుడు అది కుదరలేదని చెప్పారు. అయినప్పటికీ, ప్రభాస్‌తో కలిసి పనిచేయాలనే ఆశ మాత్రం తగ్గలేదని, నమ్మకంతో ఎదురుచూశానని మాళవిక మోహనన్ తెలిపారు.

## రాజాసాబ్‌పై భారీ అంచనాలు

### ప్రీ ఈవెంట్‌లో ప్రభాస్ను పలకరించిన హియా

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, ఇటీవల గ్రాండ్‌గా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. 'బాహుబలి', 'సలార్', 'కల్కి' లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రభాస్ స్టార్‌డమ్ మరో స్థాయికి చేరిన సంగతి తెలిసిందే. అయితే ప్రభాస్‌లోని కామెడీ టైమింగ్‌ను వెండితెరపై చూసి చాలా కాలమే గడిచిపోయింది.చివరిసారిగా 'డార్లింగ్' చిత్రంలో ప్రభాస్ తన ఫన్ యాంగిల్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు. దాదాపు 15 ఏళ్ల తర్వాత, మళ్లీ అదే స్థాయిలో కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రభాస్ కనిపించనున్నాడనే టాక్‌తో 'రాజా సాబ్'పై అంచనాలు భారీగా పెరిగాయి.పండగ సీజన్‌లో విడుదల కావడంతో ఈ సినిమా ఓ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఓ ఆసక్తికర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న మారుతి కుమార్తె హియా దాసరి, ఈవెంట్‌లో ప్రభాస్‌ను పలకరిస్తున్న వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ప్రభాస్ కూర్చుని ఉండగా వెనుక నుంచి వచ్చిన హియాను ఆయన ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకుని మాట్లాడిన తీరు అభిమానుల మనసులను గెలుచుకుంది. ఈ మధురమైన క్షణాలను హియా స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, 'హీరో గారు? మీరు నిజంగా ఎంతో మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది. దీనిపై దర్శకుడు మారుతి కూడా లవ్ ఎమోజీలతో రియాక్ట్ అయ్యారు. అంతేకాదు, ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ కూడా ఈ పోస్ట్‌పై స్పందించడం విశేషం.'రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఫన్, రొమాన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం, ప్రభాస్ అభిమానులకు నిజమైన పండగ కానుక అవుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే? 'డార్లింగ్' తర్వాత ప్రభాస్ కామెడీ మ్యాజిక్‌ను 'రాజా సాబ్' ఎంత స్థాయిలో రిపీట్ చేస్తాడనేది చూడాలి.



## లెనిన్ కోసం భాగ్య శ్రీ వెయిటింగ్..!

అందం, అభినయం ఉన్నా కూడా హిట్ అందుకోవడంలో కాస్త వెనుకబడి ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. పర్ఫెక్ట్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ అమ్మడు తొలి సినిమా మిస్టర్ బచ్చన్ తోనే యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరేట్ అయ్యింది. మిస్టర్ బచ్చన్ సరిగా మెప్పించలేకపోయినా విజయ్ దేవరకొండ కింగ్ డం తో సత్తా చాటుతుందని అనుకోగా ఆ సినిమాలో ఆమెది హీరోయిన్ కి తక్కువ సైడ్ రోల్ కి ఎక్కువ అన్నట్టుగా చేశారు. కనీసం ఆ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య ఉన్న సాంగ్ కూడా తీసేసి భాగ్య శ్రీ ఫ్యాన్స్ ని హర్ట్ అయ్యేలా చేశారు. ఆ సినిమా రిజల్ట్ ని ఊహించని భాగ్య శ్రీ కాస్త అప్సెట్ అయ్యింది. ఐతే నవంబర్ లో రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అలరించింది భాగ్య శ్రీ. అందులో ఒకటి కాంత కాగా మరొకటి రామ్ తో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ సినిమా కాస్త సందడి చేసినా కాంత ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఆంధ్రా కింగ్ తాలూకా మంచి సినిమానే కానీ అది ఎందుకో ఆడియన్స్ సరిగా రిసీవ్ చేసుకోలేదు. ఆంధ్రా కింగ్ లో భాగ్య శ్రీ లుక్స్ ఆకట్టుకున్నాయి. ఐతే అమ్మడు నెక్స్ట్ అక్కినేని అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. చేస్తున్న సినిమాలన్నీ రిలీజ్ ముందు బజ్ రావడం ఆఫ్టర్ రిలీజ్ నీరస పడేలా చేయడం భాగ్య శ్రీ కెరీర్ లో ఇప్పటి వరకు అది రిపీట్ అవుతూ వచ్చింది. ఐతే లెనిన్ విషయంలో అది జరగకూడదని అనుకుంటుంది భాగ్యం. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఆమె గ్లామర్ తో పాటు యాక్టింగ్ టాలెంట్ ని ఆడియన్స్ గుర్తించారు.సో లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే అమ్మడు తిరిగి ఫాంలోకి వచ్చినట్టే అవుతుంది. అందుకే లెనిన్ సినిమా కోసం భాగ్య శ్రీ ఆసక్తిగా ఎదురుచూస్తుంది. అసలైతే అఖిల్ లెనిన్ కూడా నవంబర్ రిలీజ్ ప్లాన్ చేశారు కానీ పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కాస్త షూటింగ్ అవ్వకపోవడంతో నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి లేదా సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ కలిసి లెనిన్ సినిమా నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న లెనిన్ సినిమా నుంచి అప్పట్లో వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేసింది. ఈ సినిమాలో ముందు హీరోయిన్ గా శ్రీలీలను అనుకోగా ఆమెతోనే టీజర్ వదిలారు. కానీ కొంత షెడ్యూల్ అయ్యాక శ్రీలీల డేట్స్ అడ్జస్ట్ అవ్వట్లేదని ఆమె ప్లేస్‌లో భాగ్య శ్రీని తీసుకున్నారు.



## ప్రభాస్ మ్యాష్ అప్ వీడియో విడుదల

ప్రభాస్‌కు అంతర్జాతీయ స్థాయిలో అభిమానులు ఉన్న విషయం తెలిసిందే. ఆయన సినిమా వస్తుందంటే ఇండస్ట్రీలో సందడి నెలకొంటుంది. మరికొన్ని రోజుల్లో ఆయన 'ది రాజాసాబ్'తో పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. దీని ప్రచారంలో భాగంగా చిత్రబృందం ఓ మ్యాష్‌అప్ వీడియో విడుదల చేసింది. ప్రభాస్ కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి ఆయన సినిమాలు విడుదలైనప్పుడు అభిమానుల చేసే సందడి, ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులు ఆయన గురించి పంచుకున్న మాటలు ఆ వీడియోలో చూపించారు. గతంలో ప్రభాస్ అభిమానులను ఉద్దేశించి చెప్పిన కొన్ని మాటలు ఎమోషనల్‌గా ఉన్నాయి. తనకు ఒక్క అభిమాని ఉన్నా చాలు అనుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు ఆయన చెప్పారు.

## మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ – స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్–నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్– లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.

## బడ్జెట్ పెరగడంతోనే టిక్కెట్ల రేట్లు పెరుగుదల

### - నిర్మాత నాగవంశీ వెల్లడి

సినిమా బడ్జెట్ ఆధారంగానే టికెట్ ధరలు పెంచుతున్నామని ఎవరినీ దోచేయడానికి కాదని నిర్మాత నాగవంశీ చెప్పారు. తాము బతికేదే ఇండస్ట్రీ మీద అని అలాంటప్పుడు టికెట్ ధరలు పెంచి ప్రేక్షకులు థియేటర్‌లకు రాకుండా ఎందుకు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన టికెట్ ధరల గురించి ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కొన్ని సినిమాలకు టికెట్ ధర రూ.99 నిర్ణయించారు. ఆ చిత్రాలు చిన్నవి కాబట్టి వాటికి ఆ ధర పెట్టినా కూడా బ్జడెట్‌కు సరిపడా ఓపెనింగ్స్ వచ్చేస్తాయి. అలాగే రూ.100కోట్లు, రూ.500కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్నప్పుడు దాని ప్రకారం టికెట్ రేట్లు పెంచుతాం. అంత భారీ చిత్రాలకు కూడా రూ.99 ఉంటే సంవత్సరం ఆడితేగానీ రికవరీ అవ్వదు. ఇది సింపుల్ టాపిక్ దాన్ని చాలా పెద్దది చేసి మాట్లాడుతున్నారు. జనాలను దోచేయాలని నిర్మాతలెవరూ అనుకోరు. బ్జడెట్ ఎక్కువ ఉన్నవాటికి మాత్రమే ధరలు పెంచుతున్నామని అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఛాంపియన్స్

తిరుమల శ్రీవారిని 'ఛాంపియన్' చిత్ర బృందం దర్శించుకుంది. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్.. స్వామివారి సేవలో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**